
క
థ

ఆంధ్రప్రభ - వంగూరి ఫౌండేషన్ అంతర్జాతీయ తెలుగు రచయిత్రుల కథల పోటీలో 5000 రూపాయలు బహుమతి పొందిన కథ

4

# అత్తయ్యా



మధ్యాహ్న సమయం. ఎండ తీక్షణంగా కాస్తుంది. 'ఏమండీ, కుటుంబ వివరాలు వ్రాసుకోవాలి. కాస్త తలుపు తీస్తారా' అన్న కేకతో తలుపు తీసి సాదారంగా వత్సలను ఆహ్వానించింది సత్యవతమ్మ. పాత కుర్చీ వేసి, కుండలోని మంచినీళ్లు ఇచ్చింది. చల్లని నీళ్ల త్రాగగానే ఎంతో సేద తీరినట్లయింది వత్సలకు. గత పదిరోజుల నుంచి జనాభా లెక్కల సేకరణ నిమిత్తం ఇళ్ల సందర్శన చేస్తుంది. మానవతా విలువలు అడుగంటి పోతున్న ఈ రోజులలో మర్యాద కోసమన్నా లోపలికి

- శ్రీమతి రావులపల్లి రామలక్ష్మి

ఆహ్వానించరు. హౌస్ లిస్టింగ్ షీటులో థర్టీఫైవ్ కాలమ్స్ నింపాలి. ఫామిలీ షీటు నింపాలి. సంకతాలు పెట్టించుకోవాలి. ఒక కుటుంబానికి వివరాలు వ్రాయడానికి కనీసం అర్ధగంట సమయం పడుతుంది. ప్రతి ఇంటి దగ్గరా నించొనే వ్రాయాలంటే ఎంత కష్టం? కాని ఈ వృద్ధురాలు చదువుకోకపోయినా ఆమె పట్ల కృతజ్ఞతలు ఆ నింపుకొని వివరాలు భార్యాబిడ్డలతో

ఉంటున్నాడుట. తనను నెత్తిన పెట్టుకొని చూసుకుంటాడని, తనకు కావలినవన్నీ కొడుకే అమరుస్తాడని తెల్పింది. ఒక పక్క వివరాలు అడుగుతూనే నేల, గోడ, పై కప్పులను గది, చాలా పాతగా వెలిసిపోయి వుంది. అందులోనే ఒక ప్రక్కగా కిరోసిన్ స్టవ్, కొద్దిగా వంట పాత్రలూ ఉన్నాయి.

అమ్మా, ఎప్పుడు తిన్నావో, ఏమో, కాసేపాగు తల్లీ ఓ ముద్ద వండుతాను. తినేసి వెళ్ళువుగాని, పాపం, ఎండనబడి తిరుగుతన్నావు? ఆ ముసలామె ఆప్యాయతకి కళ్లు చెమర్చాయి వత్సలకు.

"ఇదిగో మామ్మా, నా టిఫిన్ బాక్స్, మా టీచర్లకి బ్యాగులో టిఫిన్ బాక్సులు ఉంటాయిలే" చిన్నగా నవ్వుకుంటూ వెళ్లడానికి లేచింది. ఇంతలో గుమ్మంలో స్కూటర్ ఆగిన శబ్దం వినబడింది. ఓ 30-35 ఏళ్లుంటాయి ఆయనకు. స్కూటర్ దిగి సరాసరి మేడ మీదకు వెళ్లబోతున్నాడు. సత్యవతమ్మ గబగబా దగ్గరకు వెళ్లింది. "బాబూ, మురళీ, బియ్యం తెచ్చావా?" ఆశగా అడుగుతుంది.

అంతే గయ్ మని లేచాడు తల్లిమీద. 'ఏం నాకేమీ పనీ పాటా లేదనుకున్నావా? నాలుగు రోజుల నుంచీ ఒకటే ప్రాణం తీసేస్తున్నావు. ఏ జావో, గంజో తాగి పడివుండు. అయినా ఇంకా ఎవరిని ఉద్ధరించడానికి ఇంకా బ్రతికున్నావు? రేపో మాపో కాటికి పోయేదానికి బియ్యం, కాయ గూరలు అంటూ రోజూ చంపుకు తింటావు? ప్రక్కన ఎవరో ఉన్నరన్న ఇంగిత జ్ఞానం కూడా లేకుండా విసురుగా అనవలసినవి అనేసి మేడపైకి వెళ్లిపోయాడు. కొడుకు మాటలకు ఆమె మొహం చిన్నబోయింది. కాని క్షణికం మాత్రమే. ఇవన్నీ ఆమెకు మామూలేమో మరి. తెల్లబోయి చూస్తున్న వత్సలతో, "పాపం వాడేదో చికాకులో ఉన్నట్లున్నాడు. నేనే బుద్ధి లేకుండా వాడిని విసిగించాను. చిన్నప్పటి నుండీ అంతే వాళ్ల నాన్నలాగే ముక్కు మీద కోపం. లేని నవ్వు మొహం మీదకు తెచ్చుకుని అంది.

మేడమీదకు వెళ్లిన కొడుకు గోడకు కొట్టిన బంతిలా క్షణంలో మళ్లీ కిందకు వచ్చాడు

ఇదుగో ముసిలీ, నీవు ఇక్కడే ఉంటే నా బుర్ర మాటి మాటికీ ఖరాబ్ చేస్తావు. ఇక ఈ ఇంట్లో ఒక్క క్షణం కూడా ఉండటానికి వీల్లేదు. ఊళ్లో చాలా అనాధాశ్రమాలున్నాయి పోయి అక్కడే ఉండు. నాకూ ఓ వెయ్యిరూపాయలు అద్దె అయినా వస్తుంది. అర్థమయిందా, నీకెవరూ లేరని చెప్పు. అక్కడ నీ లాంటోళ్లందరూ ఉంటారు. మూడు పూట్లా తిని ఉండొచ్చు. సాయంత్రం నేను డ్యూటీ నుంచి వచ్చే సరికి నీవు ఇంట్లో ఉండకూడదంతే" తల్లికి వార్నింగ్ ఇచ్చేసి చాటుగా చూస్తున్న పెళ్లానికి కళ్లతోనే సైగ చేసి వెళ్లిపోయాడు. ముఖంలో రక్తం చుక్క లేనట్లున్న ఆమెను చూస్తే జాలేసింది. ఇక చేసేదేమీ లేక ప్రక్క ఇంటికి దారి తీసింది.



వత్సల.

❖❖❖

బంగాళా ఖాతంలో అల్పపీడనం. రెండు రోజులగా ఎడతెరిపి లేకుండా వాన కురుస్తూనే వుంది. ఈ రోజే కాస్త తెరిపిచ్చింది. ఈ వేసవి సెలవుల్లో సరదాగా కుటుంబ సభ్యులతో గడపకుండా ఈ సెన్సెస్ డ్యూటీ ఒకటి...అని మనస్సులోనే తిట్టుకుంటూ బయలుదేరింది వత్సల. నేలంతా ఇంకా చిత్తడిగా బురదగా ఉంది. ఈ రోజు అసలు వెళ్లకూడదనుకుంది. కాని రేపు మళ్లీ కుళాయిలు వచ్చేరోజు. తనకు అస్సలు రెస్పాన్స్ ఇవ్వరు. ఈ రెండు రోజులూ సత్యవతమ్మే మనసులో మెదిలింది. ముందు ఆమెను కలుకరించి అప్పుడు సర్వే మొదలు పెడదామనుకుంది.

ఆటోలో అర్ధగంటలో ఆ ఏరియా చేరుకుంది. సత్యవ తమ్మ ఇంటి ముందు టెంట్ వేసి ఉంది. ఆమె చనిపోయి మూడవ రోజట. చిన్న దినం చేస్తున్నారు. చుట్టు ప్రక్కల వాళ్లు ఆమె చావు గూర్చి ఏవో గుస గుస లాడుకుంటున్నారు. కాని పైకి మాత్రం మౌనం నటిస్తున్నారు. ఆమె ఫోటోకి దండ వేసి ఉంది. దీపం వెలిగించారు. ఫోటో దగ్గర ఆమె కిష్టమైన పలహారాలన్నీ ఉంచారు. "అమ్మకు నాటు కోడి కూరంటే ఎంతి ష్టమో అందుకే మా ఆవిడ కష్టపడి వండి పెట్టింది అమ్మకు" గాద్గద స్వరంతో చెప్తున్నాడు మురళి అక్కడి వారికి. వత్సలకు ఒళ్లు మండిపోయింది. అది నటనేనని తనతోపాటు అక్కడున్న వారందరికీ తెలుసు. బ్రతికుండగా గుప్పెడు మెతుకులు పెట్టడానికి మహా కష్టపడి పోతుంటారు. చనిపోయాక బిర్యానీ నుంచీ పాయసం వరకూ ఫోటో దగ్గర పెడతారు. నిజంగా ఆమె లేచొచ్చి తింటానంటే అక్కడ గంజన్నం కూడా ఉంచరేమో! ఛీ!ఛీ! ఏం మనుష్యులో? విరక్తిగా కదిలింది వత్సల.

ఆటోలో అర్ధగంటలో ఆ ఏరియా చేరుకుంది. సత్యవ తమ్మ ఇంటి ముందు టెంట్ వేసి ఉంది. ఆమె చనిపోయి మూడవ రోజట. చిన్న దినం చేస్తున్నారు. చుట్టు ప్రక్కల వాళ్లు ఆమె చావు గూర్చి ఏవో గుస గుస లాడుకుంటున్నారు. కాని పైకి మాత్రం మౌనం నటిస్తున్నారు. ఆమె ఫోటోకి దండ వేసి ఉంది. దీపం వెలిగించారు. ఫోటో దగ్గర ఆమె కిష్టమైన పలహారాలన్నీ ఉంచారు. "అమ్మకు నాటు కోడి కూరంటే ఎంతి ష్టమో అందుకే మా ఆవిడ కష్టపడి వండి పెట్టింది అమ్మకు" గాద్గద స్వరంతో చెప్తున్నాడు మురళి అక్కడి వారికి. వత్సలకు ఒళ్లు మండిపోయింది. అది నటనేనని తనతోపాటు అక్కడున్న వారందరికీ తెలుసు.

రాత్రి పడక గదిలో భర్తతో తన గోడంతా వెళ్లబోసుకుంది సత్యవతమ్మ చావుకి ఆమె కుమారుడే కారణమంది. విశ్వాస ఘాతకుడంది. భార్య కోపం తగ్గేవరకూ ఆగి అన్నాడు. వత్సలా నీవు కోపగించు కోనంటే ఓ విషయం చెప్తాను. ఒక్క సత్యవతమ్మే కాదు. ప్రతి స్త్రీ, తన మాతృప్రేమతో బిడ్డలమీద మమకారంపెంచుకుంటుంది. పెద్దయ్యాక వారు తల్లి దండ్రులను ఆదరించరు. వారు కూర్చున్న చెట్టునే నరుక్కు న్నట్లు తల్లిదండ్రులను వృద్ధాప్యంలో కష్టపడతారు.

'మా అమ్మదే తీసుకో, నేను పుట్టగానే నాన్న చనిపోయినా, తల్లీ, తండ్రీ తానై పెంచింది. ఆమెకు పురిట్లో జబ్బు చేసి పోతపాలతో పెంచిందని ఒకసారి నీతో చెప్తే, నీవు మాటిమాటికి మా అమ్మను ఎలా ఈసడించే దానివి? మొన్నసెలవులకి మా ఊళ్లో జరిగిన సంగతులు గుర్తు తెచ్చుకో ఒక్కసారి అన్న భర్త శ్రీధర్ మాటలకు క్రితం సెలవుల్లోకి వెళ్లింది ఆమె మనస్సు.

కేవలం రెండంటే రెండే రోజులే ఉండే షరతు మీద అత్తవారి ఊరు బయలుదేరింది వత్సల. ఉత్త చెవి కన్నా తాటకు చెవి మేలని, రెండు రోజులకయినా భార్య ఒప్పుకుందని సంతోషించాడు శ్రీధర్. ఆటో దిగి గుమ్మంలో అడుగుపెట్టిన కొడుకు, కోడలు, మనవడిని చూసి చాటంతయ్యింది రాజమ్మ మొహం. కొడుక్కిష్టం అని చంద్రకాంతలకు పెసరపప్పు నాబెట్టింది. గుత్తివం కాయ కూరవండి బెండ కాయ పులుసుచేసింది. గోంగూర బండపచ్చడి చేసింది. కమ్మగా వేడివేడిగా వండిపెట్టిన భోజనాలు సుష్టుగా తిని మధ్యాహ్నం హాయిగా నిద్రపోయారు.

సాయంత్రం వత్సల నిద్రలేచేసరికి పెరట్లో తల్లీ కొడుకులు సంభాషించుకుంటున్నారు. తనకున్న జబ్బులన్నీ ఏ కరువు పెడుతుంది కొడుక్కి. కీళ్లవాపులంట, ఆయాసంట ఇలాంటి వన్నీ. తశ్రీఅంటున్నాడు, అమ్మా నాతో పట్నం వచ్చెయ్. అక్కడ మంచి స్పెషలిస్టుకు చూపిస్తాను" అని.

అంతే సర్రున మండుకొచ్చింది వత్సలకు. భర్తను ఏదో పని ఉన్నట్లు పిలిచింది.

'అక్కడెవరున్నారు ఈమెకు చాకిరీ చేయడానికి? మనమా, ఉదయం పోయి సాయంత్రానికి వస్తాము. నాకు ఇటువంటి బర్డెన్స్ అవీ పెట్టకండి. అయినా నేను కష్టపడుతుంది నా బిడ్డ భవిష్యత్ ఉజ్వలంగా ఉండాలని. అంతేకాని అడ్డమయిన వారికి చాకిరీ చేయడానికి కాదు. కావాలంటే ఎంతో కొంత డబ్బు పడేయ్యండి. ఇక్కడే చూపించుకుంటుంది" రోషంగా అంది.

"వత్సలా...ఉష్ కాస్త నెమ్మదిగా మాట్లాడు. అమ్మ వింటే బాధపడుతుంది" అనునయంగా అన్నాడు శ్రీధర్.

ఓసి, ఎంత ప్రేమ కారిపోతుంది తల్లిమీద? పోతపాలతో పెరిగితేనే ఇంత ప్రేమ అయితే తల్లిపాలు తాగితే ఇంకెంత తల్లిడిల్లి పోదురో? దీర్ఘం తీస్తూ అనేసరికి పూర్తిగా తగ్గిపోయాడు. అయినా కడుపులో లేని ప్రేమ కౌగిలించుకుంటే వస్తుందా? అదే తన తల్లికి చిన్న తేడా చేస్తే పిలిపించుకుని ఎన్ని సపర్యలు చేస్తుంది. భార్య చదువుకుంది. కాని సంస్కారం కనిపించదు. తన తల్లి అయినా, భర్త తల్లి అయినా ఒకరే అన్న భావం ఆడదానిలో ఎప్పుడు వస్తుంది? ఇప్పుడు భార్యతో వాగ్వాదానికి దిగి, ఎడమొహం, పెడమొహంలా ఉండే కంటే, ఉన్న రెండు రోజులు తల్లి ఎదుట సంతోషంగా ఉంటే సరి. ప్రతిసారీ లాగే తగ్గిపోతయాడు శ్రీధర్. తనతోపాటూ సమానంగా సంపాదిస్తుందని, తనని చేతగాని వాడిలా తయారు చేసిందని ఎవరైనా అనుకున్నా సరే ప్రతీసారీ తానే తగ్గిపోతుంటాడు.

ప్రక్కింటామెతో పాటూ ప్రతీవారూ రాజమ్మను అడగడమే,



"కొడుకుతో ఊరెళ్తానంటివే, డాక్టరుకు చూపించుకోడానికి వెళ్తున్నావా" అని.

నా కొడుకు, కోడలు తమతో తీసుకు పోతామని ఒకటే పోరు పెడుతున్నారొదినా కాని నేనే వెళ్లడం లేదు. నే వెళ్లిపోతే ఇక్కడ నోరులేని మూగ జంతువుల నెవరు చూస్తారు? ఆవు, దూడలను చూపిస్తూ అంది.

అత్తమ్మ తన మాటలు వినే ఉంటుంది కాని వినలేనట్లే మామూలుగానే ఆప్యాయతగానే ఉంది. రెడు రోజులు అట్లా గడిపేసి ఊరు వచ్చేశారు.

నా కొడుకు, కోడలు తమతో తీసుకు పోతామని ఒకటే పోరు పెడుతున్నారొదినా కాని నేనే వెళ్లడం లేదు. నే వెళ్లిపోతే ఇక్కడ నోరులేని మూగ జంతువుల నెవరు చూస్తారు? ఆవు, దూడలను చూపిస్తూ అంది. అత్తమ్మ తన మాటలు వినే ఉంటుంది కాని వినలేనట్లే మామూలుగానే ఆప్యాయతగానే ఉంది. రెడు రోజులు అట్లా గడిపేసి ఊరు వచ్చేశారు.

❖❖❖

ఈ మధ్య అత్తమ్మ పోస్టుకార్డు ఎవరితోనో రాయించింది. తమ క్షేమ సమాచారాలు గూర్చి, ఆమెకు మాత్రం తాము తప్ప ఎవరున్నారు? కొడుకూ, కోడలే, తన సర్వస్వం అనుకుంటుంది. ఎంత అజ్ఞానిగా ప్రవర్తించింది ఇన్నాళ్లు? తమపై మనస్తాపం చెంది సత్యవతమ్మ లాగే హఠాత్తుగా మరణిస్తే, అప్పుడు తాము ఎంత గగ్గోలు పెట్టినా ఫలితమేముంటుంది? అమ్మో, దేవుడు తనకి ముందుగానే కళ్లు తెరిపించాడు. అందులోనూ తను ఒక టీచర్! పిల్లలకు విద్యా బోధనతోపాటు నైతిక విలువలు బోధించే వృత్తిలో ఉంటూ ఇతరులకు మార్గ దర్శకురాలిగా ఉండాలే కాని తను ఒక మనిషిగా ప్రవర్తించిందా? అత్తమ్మా అని ప్రేమగా ఆమెతో మెలిగితే ఎంత ఆనంద పడేది ఆమె? ఇన్నాళ్లూ నాలుక జారుడుతో ఎంతో బాధించింది? అత్మను? భర్త మంచితనాన్ని చేతకాని తనంగా, అలుసుగా తీసుకునేది. వత్సలలో క్రమంగా మార్పు రాసాగింది.


ఇప్పుడే అత్తమ్మకు ఉత్తరం వ్రాస్తాను. మీరు ఇక ఆ ఊళ్లో వంటరిగా ఉండాల్సిన అవసరం లేదని, తమతోనే ఉండచ్చని, వ్రాస్తాను. ఇన్నాళ్లూ కళ్లకు కమ్మిన పొరలు తొలగిపోతుంటే పశ్చాత్తపం తో అంది. "ఏమండీ నా వర్క్ అవ్వగానే ఊరెళ్లి అత్తమ్మను తీసుకొద్దాం. మనతోనే ఉంచుకుందాం"

భార్యలో వచ్చిన మార్పుకి మనసారా స్వాగతించాడు శ్రీధర్.

●

# సేవలోనే అందం ...

ప్రఖ్యాత వేదాంతి సోక్రటీస్ మహాకురూపి. ఒకసారి అతను అద్దంలో తన మొహం చూసుకుంటున్నాడు. అతని శిష్యుడు గురువుని చూసి చిరునవ్వులు చిందిస్తున్నాడు. సోక్రటీస్ ఎందుకలా నవ్వుతున్నావు? అని అడిగాడు. మళ్లీ తనే "ఓహో! నీనవ్వుకి అర్థం తెలిసిందిలే... నేనింత కురూపిగా ఉన్నా చాలా సేపు అద్దంలో చూసుకుంటున్నాను కదూ? ఇలా నేను రోజూ చేస్తాను, తెలుసా? శిష్యుడు దిమ్మెరపోయాడు. తన తప్పు తెలిసిందతనికి. సిగ్గుతో తల వంచుకున్నాడు. క్షమించమని అడిగాడి. చూడరా బాబూ! అద్దంలో చూసుకోవటం వల్ల నా కురూపత్వం నాకు బాగా తెలుస్తోంది. నా అందా వికారాన్ని కప్పిపుచ్చుకుని అందరిలో మంచి అనిపించుకోవాలంటే నేను అన్నీ మంచి పనులు చేస్తుండాలి. సమాజానికి సేవ చేస్తుండాలి. అందరికీ మంచి చేస్తేనే నా అందవికారాన్ని మర్చిపోతారు.



"అంటే అందంగా ఉన్న వాళ్లు అద్దాన్ని చూసుకోగూడదా?" శిష్యుడు సంకోచిస్తూ అడిగాడు. "అలా అనికాదు. అందం ఉన్నవాళ్లు కూడా అద్దంలో చూసుకుంటూ దేవుడు నాకింత అందం ఇచ్చాడు కాబట్టి అంతకన్నా అందమైన మంచి పనులు చేయాలి. చెడ్డ పనులనుంచి మమ్ములని కాపాడు. వ్యక్తుల గుణ గణాలు అందం, వికృతం పై ఆధారపడి ఉండవు. మంచి చెడు భావాలు వల్ల మన పనులుంటాయి. మంచి పనులు చేస్తే కురూపి కూడా సుందరంగా కనపడతాడు. చెడు పనులుచేస్తే ఎంత అందంగా ఉన్నా కురూపిగానే అనిపిస్తాడు.

- అచ్యుతుని రాజ్యశ్రీ